



# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 23 మార్చి 2026

4 పేజీలు





## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్
# జిల్లా ప్రథమ మహాసభ





▪ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తాం ఎమ్మెల్యేలు

తిరుపతి, మార్చి 22,మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి రాసి బిల్డింగ్ లో జిల్లా అధ్యక్షులు శ్రీధర్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు మాట్లాడుతూ జర్నలిజం గమనం పై మీడియా కమీషన్ వేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ లకు సంబంధించి 13 డిమాండ్స్ సాధన కోసం ఈ నెల 4వ తేదీ విజయవాడలో భారీ ర్యాలీ నిర్వహించాం. జర్నలిజం తన స్వేచ్ఛను కోల్పోయింది. జర్నలిజం, వ్యాపారం, రాజకీయం కలిసి జర్నలిజాన్ని భ్రష్టిపట్టిస్తున్నారు. ప్రస్తుతం జర్నలిస్ట్ ల విధులను యాజమాన్యాలు నిర్ణయిస్తున్నాయి. జర్నలిస్ట్ లకు వృత్తి పరమైన భద్రత లేదు. సోషల్ మీడియా రాకతో ఎవరు జర్నలిస్టో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.

జర్నలిజం తీరుతెన్నుల పరిశీలనకు మీడియా కమీషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. ఏఐతో ఫేక్ వీడియోస్ ప్రసారం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటుపై స్పందించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు తమ సమస్యల పట్ల ఎలా స్పందిస్తారో అనేదానికి ఈ నెల 4వ తేదీ విజయవాడలో జరిగిన ర్యాలీ నిరూపించింద న్నారు. జర్నలిస్ట్ వృత్తిలో బాధ్యతలు మారాయి. సేవ్ జర్నలిజం...ప్రొటెక్ట్ జర్నలిజం అని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు వచ్చింది. మారుతున్న పరిస్థితులను చూసాక సేవ్ జర్నలిజం అన్నారు. ఎన్నో ఉద్యమాల్లో జర్నలిజం పాత్ర ఎనలేనిది, అక్రిడిటేషన్ ఒకప్పుడు బాధ్యతగా ఉండేది...ఇప్పుడు డిమాండ్ గా మారిందని తెలిపారు.

జర్నలిస్ట్ ల ఇంటి స్థలాల కేటాయింపు ఎమ్మెల్యేల ఒత్తిడి మేరకు జరుగుతున్నాయి. ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్ట్ లకు మూడు సెంట్ల స్థలం ఇస్తామన్న హామీ నెరవేర్చాలన్నారు. దేశంలో 18 రాష్ట్రాల్లో జర్నలిస్ట్ లకు పెన్షన్ ఇస్తున్నాయి. వివిధ వర్గాలకు ప్రభుత్వం పెన్షన్లు ఇస్తుంది. రాష్ట్రం మొత్తం కలిపిన రిటైర్డ్ జర్నలిస్ట్ లు వెయ్యి మందికి పైగా లేరు.

ప్రభుత్వం జర్నలిస్ట్ లకు పెన్షన్ ను అమలు చేయాలని కోరారు. డిజిటల్ మీడియా యాక్ట్ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. సంఘవ్యతిరేక శక్తుల నుంచి గతంలో జర్నలిస్ట్ లపై దాడులు జరిగేవి,ప్రభుత్వానికి ఎలా ప్రైవసీ ఉంటాదని ప్రశ్నించారు. డిజిటల్ మీడియా యాక్ట్ లో సవరణలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పరిష్కరించాలి. జర్నలిస్ట్స్ అటాక్ కమిటీని ఎనిమిది ఏళ్లుగా వేయడం లేదు. మీడియా కమీషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఇళ్లు లేని జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపుతో పాటు నిర్మాణానికి కృషి చేస్తా, జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువనాయకులు లోకేష్ లు కృషి చేస్తారని తెలిపారు.ఒకరిద్దరి వల్ల ఫేక్ వార్తలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేరే వాళ్ళ జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారు. జర్నలిస్ట్ లు తమ వృత్తిలో ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నారు. తిరుపతి, తిరుమల జర్నలిస్ట్ లకు ఇంటి స్థలాల కేటాయింపుకు కృషి చేస్తానని తెలిపారు. టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మంచి కోసం జర్నలిస్ట్ లు అండగా నిలుస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిజం నిలుస్తోందని,ఫేక్ న్యూస్ రాసేవారు జర్నలిస్ట్ లే కాదన్నారు. కేంద్రం తీసుకొచ్చిన డిజిటల్ మీడియా యాక్ట్ లో సవరణకు కేంద్ర మంత్రి మురళీధర్ తో కలిసి చర్చించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా, తిరుపతి జర్నలిస్ట్ లకు భూ సమస్య కారణంగా అపార్ట్మెంట్ కట్టించి ఇచ్చేందుకు కృషి చేస్తానని, జర్నలిస్ట్ ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం అంటే ఒక ధైర్యం, సాంకేతికంగా వచ్చిన మార్పులతో క్షణాల్లో ప్రజలకు సమాచారం అందుతోంద న్నారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి నా వంతు కృషి చేస్తాన్ని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ నాయకులు అనేవాళ్ళు మీడియా లేకుంటే ప్రజలకు తెలిసే అవకాశాలు లేవు అని తెలిపారు. నాయకుల తప్పులను జర్నలిస్ట్ లు ఎత్తిచూపితే ఆరోపణలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు జయరాజ్, వెటర్నరీ జర్నలిస్ట్ నాయకులు జనార్ధన్, రాఘవ శర్మ, నాగరాజు, మోహన్ రావు, సుబ్రహ్మణ్యం రెడ్డి, జర్నలిస్టు నాయకులు నగేష్, దినేష్, గిరి, సురేంద్ర, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.కోటి విరాళం

తిరుపతి,మార్చి 22,మనం న్యూస్:చెన్నైకు చెందిన సుబ్బారావ్ అపారల్స్ సంస్థ టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి ఆదివారం రూ.కోటి విరాళంగా అందించింది.ఈ మేరకు దాత జే.రాజా రమేష్ తిరుపతిలోని టీటీడీ అదనపు ఈవో బంగ్లాలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



## కుప్పంలో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ

చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి – ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైతశకం - 48) ను ఘనంగా పంపిణీ చేశారు. త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో రూపొందించిన ఈ కాలసూచికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, తూర్పు పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ తెలుగు కాలసూచికలో భగవద్గీత వచనాలను సమగ్రంగా చేర్చి, ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించడం విశేషమన్నారు. ఇందులో ఆత్మజ్ఞానం, దేవాలయ సంప్రదాయాలు, తెలుగు పండుగల విశిష్టత, తెలుగు నెలల ప్రాముఖ్యతతో పాటు భగవద్గీత శ్లోకాల సారాంశం ద్వారా జీవన సమస్యలకు పరిష్కార మార్గాలను పొందుపరిచినట్లు తెలిపారు. అలాగే తెలుగు తిథులతో పాటు ఆంగ్ల తేదీలను కూడా సమన్వయంతో చేర్చి ప్రజలకు ఉపయోగ కరంగా రూపొందించిన ఈ కాలసూచికను అందించడం హర్షించదగ్గ విషయమని అభినందించారు. అనంతరం ఈ క్యాలెండర్లను 19వ వార్డు కౌన్సిలర్ జిమ్ దాము, నాయకులు సురేష్, ఆర్యవైశ్య కుల సంఘము నాయకులు మంజు తదితరులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు కృష్ణ, సభ్యులు దేవరాజు, నాగరాజు, ప్రకాష్, కృష్ణారెడ్డి, సర్వనా, లోకేష్, చరణ్, శశాంక్, రాధా, ఇందిరా, వెంకటలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు.








## ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించిన APWJF సభ్యులు

తిరుపతి అర్బన్ మండలం రాస్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (APWJF)తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలకు విశిష్ట అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించిన APWJF సభ్యులు.విలేకరులు అందరూ నాకు సోదర సమానులే... ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా.చంద్రగిరి నియోజకవర్గంలోని విలేకరులకు త్వరలోనే ఇంటి స్థలాలు మంజూరు చేయిస్తా ఎమ్మెల్యే గారు. తిరుపతి రూరల్ మండలంలో ప్రెస్ క్లబ్ కోసం 25 సెంట్లు స్థలాన్ని కేటాయించి కట్టించే బాధ్యత తీసుకుంటాం .ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు , విలేకరులు పాల్గొన్నారు.

# ఏపిడబ్ల్యుజెఎఫ్ తిరుపతి జిల్లా కొత్త కమిటీ ఎన్నిక

▪ ఏపిడబ్ల్యుజెఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గాజుల చెంగల్రాయులు (గాంధీ), వళిగళం గోపి, కోశాధికారిగా కె.శ్రీనివాస్ ఎన్నిక




జి.చంగల్రాయులు (గాంధి) అధ్యక్షులు



వి.గోపి ప్రధాన కార్యదర్శి



పానేటి చెంగల్రాయులు యాదవ్ ఉపాధ్యక్షులు



కె.శ్రీనివాస్ కోశాధికారి

తిరుపతి మార్చి 23 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) తిరుపతి జిల్లా అధ్యక్షులుగా గాజుల చంగల్రాయులు (గాంధి) (మనం దినపత్రిక), ప్రధాన కార్యదర్శిగా వళిగళం గోపి (ప్రజాశక్తి దినపత్రిక), కోశాధికారిగా కె.శ్రీనివాస్ (మనం) ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షులుగా పానేటి చెంగల్రాయులు యాదవ్, మల్లెల వాణి, నందకుమార్, కె.రవి, డి.ధనశేఖర్, ఘట్టమనేని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా ఎం.సురేష్ రాజ, డి.వి.రావు, పి.రాజారెడ్డి, జయకుమార్, సిఆర్ శ్రీనివాసన్, రాజారెడ్డిలను మహాసభ ఎన్నుకుంది. కార్యనిర్వాహక కార్యదర్శిగా టి.తులసీరామ్, మీడియా కోఆర్డినేటర్ గా పి.సుధీర్, కార్యవర్గ సభ్యులుగా పి.మునిభాస్కర్ రెడ్డి, కె.హరి బాబు, గంధం చంద్రశేఖర్, కె.నాగరాజ, రాధాసురేష్, ఎ.ప్రకాష్, కె.సుధాకర్, పి.యాసిన్, జి.చంద్రశేఖర్, ఆర్.భక్తవత్సల రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టు ఆదిమూలం శేఖర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఏపిడబ్ల్యుజెఫ్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు తిరుపతిలోని రాస్ భవనంలో ఆదివారం జరిగాయి. ఈ సభల్లో జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.

# రూ.1.5 కోట్ల అభివృద్ధి పనులు



▪ -ప్రగతి పథంలో బొమ్మసముద్రం

పూతలపట్టు నియోజకవర్గంలోని ఐరాల మండలం బొమ్మసముద్రం గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోంది. సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి కూటమి ప్రభుత్వం గ్రామానికి కొత్త రూపు తీసుకువచ్చింది. ఈ కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో గోకులం షెడ్లు, చెరువు మోరవ కల్వర్టుల మరమ్మతులు, ఆరోగ్య కేంద్రం, ఎంపీపీ పాఠశాల ప్రహరీ గోడ, కొత్త పాఠశాల భవనాలు, సిమెంట్ రోడ్లు, దళితవాడలో కమ్యూనిటీ హాళ్లను వారు ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా, మంగళ వాయిద్యాలతో వారిని ఆహ్వానించి పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడిన వారు, అభివృద్ధి మరియు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. బొమ్మసముద్రం పంచాయతీ అభివృద్ధి పనులతో మోడల్ గ్రామంగా మారడం ఆనందదాయకమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేయకుండా అభివృద్ధిని గుర్తించాలని సూచించారు.




## చీకట్లో గుర్తుతెలియని లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరు మృతి!

పూతలపట్టు మార్చి 22 మనం న్యూస్:గుర్తుతెలియని లారీనికారు ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం ఉదయం .4 30 నిమిషాలకు పూతలపట్టు మండలం కొత్తకోట ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన ఈ సంఘటన జరిగిందిసంబంధించిన వివరాల మేరకుతిరుమల వెళ్తూ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది ఈ ప్రమాదంలోఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు గాయపడిన వారిని కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రికి తరలించారు పూతలపట్టు మండలంలోని పి. కొత్తకోట సమీపంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన వారిది కర్ణాటక రాష్ట్రం మండ్య ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు తిరుమల దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది వారు ప్రయాణిస్తున్న KA11 C 8932 నంబర్ గల షిఫ్ట్ డిజైర్ కారు ముందు వెళ్తున్న గుర్తు తెలియని లారీని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతులు సతీష్,(50) కారు డ్రైవర్ ముందు సీటులోనే మృతి చెందాడు భాగ్యలక్ష్మి (45)గా గుర్తించారు.కారులో ప్రయాణిస్తున్న శశాంక్ (23), పవని (10), మహాలక్ష్మి (12), తుషార (4)లకు స్వల్ప గాయాలు కావడంతో సమీప ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన లారీ వివరాలు తెలియరాలేదు. సమాచారం తెలుసుకున్న వెంటనే పూతలపట్టుసిఐ గోపి తన సిబ్బందిని తీసుకుని ఘటన స్థలానికి చేరుకున్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రగతికి పునాది:!

- బొమ్మ సముద్రంలో రూ.1.50 కోట్లతో అభివృద్ధి !




పూతలపట్టు ఐరాల మార్చి 22 మనం న్యూస్: గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రగతికి పునాది అని చిత్తూరుపార్ల మెంటు సభ్యులు దగ్గుమల్లప్రసాద రావు పూతలపట్టు నియోజకవర్గం శాసనస భ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కొనియాడారుఆదివారం బొమ్మ సముద్రం గ్రామం నందు 1.50 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు కాణిపాకం వినాయక స్వామి దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ముఖ్యంగా రహదారులు తాగునీరు డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు శ్రీకారం చుట్టారు బొమ్మసముద్రం చెరువు మొరవ కల్వర్టును ప్రారంభించిన చిత్తూరుఎంపీ దుగ్గు మల్ల ప్రసాద్ రావు, పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు అదేవిధంగా గోకులం షెడ్ను కూడా ఆయన ప్రారంభించారు

## పూతలపట్టు శాఖగ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారిగురువారెడ్డి .!





పూతలపట్టు మార్చి 22 మనం న్యూస్:పూతలపట్టు శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ఆదివారం సాయంత్రం ఆకస్మంగా సందర్శించారు రెడ్డివారిగురవా రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబుతో ఆయన మాట్లాడుతూ ఎంతమంది మెంబర్షిప్ తీసుకున్న వారిపై అడిగి తెలుసుకు న్నారు గ్రంథాలయానికి సందర్శకులు ఎంతమంది వస్తున్నారు చదువులను అడిగి తెలుసుకున్నారు. నూతన భవనం చాలా పరిశుభ్రంగా ఉండడం చూసి చాలా అద్భుతంగా ఉన్నటువంటి గ్రంథాలయాన్ని పూతలపట్టు మండల ఉద్యోగులు నిరుద్యోగులు మహిళలు విద్యార్థులు అందరూ కూడా చక్కగా వినియోగించుకోవా లని పిలుపునిచ్చారు. చినిగిన చొక్కా నైనా తొడుక్కో ఒక పుస్తకం కొనుక్కో అన్నటువంటి వీరేశలింగం పంతులు మాటలను వారు గుర్తు చేశారు. గ్రంథాలయ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి అవకాశాన్ని నేను అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఎమ్మెల్యే మురళీమోహన్ గారిని గుర్తు చేస్తూ వారు అడిగినటువంటి కాంపౌండ్ వాల్ని, యాదమరిలో నూతన భవన నిర్మాణం చేయడానికి కూడా కృషి చేస్తానని చెప్పారు. రీడర్స్ తో మాట్లాడుతూ చక్కటి పుస్తకాలు ఉన్నాయని కాంపిటేటివ్ బుక్స్ ఉన్నాయని వీటిని కూడా చదువర్లు బాగా వినియోగించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు చైర్మన్ రెడ్డి వారి గురవా రెడ్డి గారిని సాల్వతో సన్మానించారు. స్వీపర్ రాజమ్మ రీడర్స్ పాల్గొన్నారు.

## పాత గుంట గ్రామం లో దుమ్మురేపిన జల్లికట్టు

- కోడి గిత్తలకు బేజారు యువకులకు హుషారు
- ముఖ్యఅతిథిగా మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి




వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 22: వెదురు కుప్పం మండలం పాత గుంట గ్రామంలో ఆదివారం ఘనంగా జల్లికట్టు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆ ఊరికి గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. అదేవిధంగా ఊరి పెద్దలు ఆనవాయితీగా అల్లి వద్ద పూజలు చేసి మొదటి ఎద్దును హల్లులోకి పంపిస్తారు. అప్పుడు నుంచి యువకులు అల్లి వద్ద వేచి ఉంటారు. పూజలు అయిన తర్వాత జల్లికట్టును ప్రారంభించారు. నాయకులు మాజీ ఎంపీటీసీ చంద్రబాబు రెడ్డి, యువ నాయకుడు లోకేష్ రెడ్డి, తిమ్మరాజులు, భాస్కర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ముని కృష్ణారెడ్డి, పెద్దలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆ ఊరి గ్రామస్తులు వాటర్ పాకెట్లు భోజనాలు వచ్చిన ప్రజలకు ఎటువంటి లోటు సక్రమంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బొజ్జా రెడ్డి భువనేశ్వరి,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జల్లికట్టును ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ మురళి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో బొమ్మసముద్రం దూసుకెళ్తుంది




- చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు,ఐరాల మార్చి 22 మనం న్యూస్:అభివృద్ధి పథంలో బొమ్మ సముద్ర గ్రామం దూసుకెళ్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దుగ్గిమల్ల ప్రసాదరావు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ కొనియాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మసముద్రం ప్రగతి పథంలో దూసుకెళుతోంది. కోటి యాభై లక్షలతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తి చేసి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపింది కూటమి ప్రభుత్వం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్.. బొమ్మసముద్రం సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచే స్తోందని నిరూపించారు. ఇందులో ముఖ్యంగా బొమ్మసముద్రం పంచాయతీలోని తిమ్మోజిపల్లి, బొమ్మసముద్రం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లు, చెరువు మొరవ కల్వర్టుల మరమ్మతులు , ఆరోగ్య కేంద్రం, ఎంపిపి పాఠశాల ప్రహరీ గోడ, నూతన పాఠశాల భవనాలు, సిమెంట్ రోడ్లు, బొమ్మసముద్రంలో దళితవాడలో నిర్మించినకమ్యూనిటీ హాళ్ళను,ఆదివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీ మోహన్ ప్రారంభించారు.అంతకు ముందు బొమ్మస ముద్రం పంచాయతీకి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు కాణిపాకం ఆలయం పాలకమండలి చైర్మన్ మణినాయు డు, టిడిపి సీనియర్ నేత గిరి నాయుడు,ఐరాల మండలాధ్యక్షులు హరిబాబు నాయుడు నేతృతంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బాణా సంచా పేలుస్తూ.., మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. బొమ్మసముద్రం గ్రామ పంచాయతీలో అడుగడుగునా ఎంపీ, ఎమ్మెల్యేలకు కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా అక్కడే నూతనంగా ఏర్పాటు ఎన్టీఆర్ కాంశ్య విగ్రహాన్ని ఆవిష్క రించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్.. టిడిపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, ఐరాల జట్పిటిసి సుచిత్ర, తవణం పల్లె మండలాధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, బంగారు పాళెం టిడిపి మండలాధ్యక్షులు ధరణి ప్రసాద్, బొమ్మసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ రఘు,ఐరాల మాజీ జట్పిటిసి లతమ్మ, యాదమర్రి మండలాధ్యక్షులు, బంగారు పాళెం ఏయంసి చైర్మన్ భాస్కర్ నాయుడు, టిడిపి నాయకులు చొప్పా నాని తదితరులతో కలిసి తారక రాముడికి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రజలు మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అభివృద్ధి పనులన్నీ పూర్తి కావడంతో బొమ్మసముద్రం పంచాయతీ ఓ మోడల్ పంచాయతీగా.., పచ్చదనానికి మారుపేరుగా రూపాంతరం చెందడం ఆనందంగా ఉందన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని తాము చేసి చూపమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ప్రోత్సాహంతో పూతలపట్టు నియోజకవర్గం అన్ని రకాల ప్రగతి పథంలో పయనిస్తుం దన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభ్యున్నతిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, పని కట్టుకొని పని చేసే సర్కార్ పై బురద జల్లడం సరికాదని హితవు పలికిన ఎంపీ.., ఎమ్మెల్యేలు.., బొమ్మసముద్రం పంచాయతీలో జరిగిన అభివృద్ధిని చూస్తే.., మా చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందన్నారు.

# చంద్రగిరిలో అట్టహాసంగా సర్పంచ్ల అభినందన సభ

- పంచాయతీల్లో ఐదేళ్ల ప్రజా సేవకు ఆత్మీయ సత్కారం
- జగనన్న పాలనలో రూ.978 కోట్లతో అభివృద్ధి జరిగింది
- భవిష్యత్తు తరాలు సర్పంచ్ల పేరు చెప్పుకునేలా చేశాం
- అధికారం కోసం కాకుండా అభివృద్ధి కోసం పనిచేశారు
- సర్పంచ్ పదవి ముగియగానే జగనన్నకు సైనికులవ్వాలి
- సర్పంచ్ల అభినందన సభలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి




చంద్రగిరి మార్చి 22 మనం న్యూస్: చంద్రగిరి నియోజ కవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధిలో పరుగులు పెట్టించాం.. గత ఐదేళ్ల జగనన్న పాలనలో రెండేళ్ల పాటు కరోనాతో కాలం గడిచిపోయినా కేవలం మూడేళ్లలో భవిష్యత్తు తరాలు చెప్పుకునేంతలా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశాం.. రూ.978 కోట్లు ఖర్చు చేసి 5096 అభివృద్ధి పనులను పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాం.. గెలుపు, ఓటమిలు సహజం.. చేసిన అభివృద్ధి మాత్రం కళ్ల ముందరే కనబడుతుంది.. ఇప్పుడు సర్పంచ్ లుగా వున్న పేర్లు తరతరాలు గుర్తుండిపోతాయి.. అధికారం కోసం కాకుండా అభివృద్ధి కోసమే పనిచేసిన సర్పంచ్ల సహకారం మరువలేనిది.. సర్పంచ్గా మంచి పేరు తెచ్చుకున్న వారంతా పదవి ముగియగానే జగనన్నకు సైనికులుగా మారి క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలి.. ఐదేళ్ల ప్రజా సేవకు ఆత్మీయ సత్కారం చేస్తున్నాం.'' అంటూ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ ముక్కోటి ఆలయ సమీపంలోని నారాయణీ గార్డెన్స్ కల్యాణ మండపంలో సర్పంచ్ల అభినందన సభను అట్టహాసంగా నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల నుంచి సుమారు 90 మంది సర్పంచ్లు ఆ సభకు హాజరై చెవిరెడ్డి కుటుంబం నుంచి ఆత్మీయ సత్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ తన కుటుంబంలో ఒక భాగమైన సర్పంచ్లను అభినందనించడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచ్ల పదవీ కాలం ముగిసినా వారి పేరు చిరస్థాయిగా నిలబడేలా అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రతి పంచాయతీలో రూ.5 నుంచి రూ.10 కోట్లు వరకు ఖర్చు చేశామన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ల సహకారం మరువలేనిదన్నారు. సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తరువాత తలెత్తుకునేలా అభివృద్ధి చేశామే తప్ప ఎక్కడా తప్పు చేయలేదన్నారు. సర్పంచ్ల కీర్తి ప్రతిష్టలు భవిష్యత్తు తరాలు చెప్పుకుంటాయని, చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలో ఇంతలా అభివృద్ధి పరుగులు పెట్టించిన దాఖలాలు లేవన్నారు.

**నేటి సర్పంచ్లే.. రేపటి జగనన్న సైనికులు**

ఇప్పుడు సర్పంచ్లుగా వున్న వారంతా ఏప్రిల్ 2వ తేదీ తరువాత పదవీ కాలం ముగియడంతో ఇంటికి పరిమితం కాకుండా జగనన్నకు సైనికులుగా మారాలన్నారు. జగనన్న నాయకత్వంలో ఆ పార్టీ అండతో ఐదేళ్ల పాటు సర్పంచ్లుగా సేవలు అందించిన వారంతా తిరిగి జగనన్నను అధికారంలోకి తీసుకు వచ్చేంత వరకు పోరాడాలని సూచించారు. గత రెండేళ్ల క్రితం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అధికారం పోయినా సర్పంచ్లుగా వున్న వారు ఎవ్వరు పక్కచూపులు చూడక ప్రజా సేవలు తరించడం అభినందనీయమన్నారు. జగనన్న నాయకత్వంలో పనిచేసిన వారు ఎవ్వరైనా పోరాటాలతో ముందుకు సాగుతారే తప్ప ప్రలోభాలకు లొంగరని, కూటమి పెద్దల కుట్రలను ఐక్యంగా ఎదుర్కొందామని చెవిరెడ్డి సూచించారు.

**ఎన్నికల్లో ఏదో జరిగింది..**

గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లిన ఒక మనిషి చేతికి సిరా చుక్క పెట్టుకున్నప్పటి నుంచి ఎమ్మెల్యే, ఎంపీలకు ఓటు వేసి బయటకు రావాలంటే 6 నుంచి 7 నిమిషాల సమయం పడుతుందని, పోలింగ్ జరిగన రోజు ఉదయం 7గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ఓటింగ్ అలాగే జరిగినా రాత్రి 11గంటల నుంచి మరుసటి రోజు తెల్లవారు జామున 2గంటల వరకు ఒక నిమిషానికి మూడు ఓట్లు పడిననట్టుగా ఎన్నికల కమీషన్ చెప్పిన లెక్కల ప్రకారం నిర్ధారణ అవుతోందన్న చర్చ టీవీ డిబేట్లలో వేగంగా జరుగుతోందని చెవిరెడ్డి అన్నారు. అలా ఎలా జరుగుతుందని మనం కూడా ఒక్క సారి ఆలోచించాలని, ఆ ప్రకారం చూస్తే జనం మనల్ని ఓడించ లేదన్న విషయం స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఎన్నికల్లో ఫలితాలు ఎలా వచ్చిన స్వీకరించగల దమ్ము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉంది కనుకనే ఓటమి నుంచి త్వరగా బయటకు వచ్చి ప్రజల పక్షాన నిలబడ్డామన్నారు. కుట్రలు, కుతంత్రాలు, మాయా జాలంతో గెలిచిన వారు ప్రజల ముందు ఎప్పటికైనా దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు.

**అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారు..**

చంద్రగిరి నియోజకవర్గంలోని సర్పంచ్లు అధికారానికి కాక అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారని చంద్రగిరి నియోజ కవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. పల్లెల్లో వారు చేసిన అభివృ ద్ధి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని, గ్రామాలను ఇంత గొప్పగా కూడా అభివృద్ధి చేయవచ్చా..? అన్న సందేహం వచ్చేలా చేసి చూపించామన్నారు. ఇప్పుడు అధికారం లోకి వచ్చిన వారు ప్రారంభోత్సవాలు చేసుకునేందుకు రెండేళ్లు సమయం పట్టేంతలా అభివృద్ధి చేయగలిగామంటే అదంతా సర్పంచ్ల సహకారమేనన్నారు. ఇదంతా ఒక చరిత్రగా మిగిలుతుందని, చంద్రగిరిని అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత సర్పంచ్లకే దక్కుతుంద న్నారు. సిమెంటురోడ్లు, రచ్చబండలు, గ్రామ సచివాల యాలు, రైతు భరోసా కేంద్రాలు, కల్యాణ వేదికలు, కర్మక్రియల భవనాలు, యోగ, ధ్యాన మందిరాలు, మహిళా భవనాలు ఇలా చెప్పలేనంతగా అభివృద్ధి చేసి చూపడం చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. చివరగా రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ల స్థానం చాలా గొప్పదని, ఏ పల్లెకు వెళ్లినా చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనబడుతోందన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక పోయామని, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇప్పుడున్న సర్పంచ్లు తిరిగి పోటీ చేస్తే ఖచ్చితంగా గెలుస్తారన్న నమ్మకం తనకుందన్నారు. సర్పంచ్లుగా పదవీ కాలం ముగిసిన తరువాత పార్టీకీ సేవ చేయడానికి అందరూ సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ల కుటుంబీకులు పాల్గొన్నారు.

# సోమలలో పెట్రోలు నో స్టాక్




సోమల మండలంలోని అన్ని పెట్రోల్ బంకులలో పెట్రోల్ నిల్వలు లేక పెట్రోలు వాడకందారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ఐదు పెట్రోలు బంకులు ఉన్నాయి. వీటిలో సోమల లోని ఇండియన్ పెట్రోల్ బంకులో శుక్రవారం రాత్రి పెట్రోల్ నిల్వలు అయిపోగా శనివారం ఆదివారం కూడా స్టాకు తెప్పించకపోవడంతో పెట్రోలు పట్టించుకునేందుకు వచ్చిన వారికి పెట్రోలు లేదని సిబ్బంది సమాధానం చెబుతున్నారు. పుంగనూరు రోడ్డు లోని హెచ్పి బంకులో ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకు ఉన్న స్టాకు ఆ తర్వాత ఖాళీ అయిపోవడంతో సిబ్బంది నో స్టాక్ అని వినియోగదారులకు చెప్తున్నారు. ఉప్పరపల్లి లోని రెండు బంకులలో కూడా పెట్రోలు నిల్వలు ఖాళీ అయ్యాయని కందూరు సమీపంలోని పెట్రోల్ బంక్ నందు కూడా నిల్వలు లేవని వినియోగదా రులు అంటున్నారు. సోమల సమీప మండలాలైన సదుం చౌడేపల్లి మండలాలలో కూడా కొన్ని పెట్రోలు బంకులలో పెట్రోల్ నిండుకుందని సమాచారం. శనివారం రంజాన్ ఆదివారం సెలవు రావడంతో స్టాకు వస్తుందో రాదో తెలియని పరిస్థితి ఉందని నిర్వాహకులు అంటున్నారు. దీంతో పెట్రోల్ తో నడిచే వాహనాల యజమానులు పెట్రోల్ కోసం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.



## లక్షల వ్యయంతో 80 అడుగుల సిసి రోడ్డు నిర్మాణ పనులు.

పీలేరు మార్చి 22 మనం న్యూస్: పీలేరు పట్టణంలో కడప రోడ్డు మార్గంలోని సాయిరాం వీధి పాత కొలిమి వీధిలో 4 లక్షల వ్యయంతో 80 అడుగుల సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ఎక్కడ గాని సిసి రోడ్లు మురుగునీటి కాలువలు లేవని వెయ్యలేదని మాట రాకుండా ఉమ్మడి కూటమి ప్రభుత్వం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, ఎంపీటీసీ అమర్నాథరెడ్డి నాయకులు సందీప్ రెడ్డి, వైవి రమణ (ఎల్ఐసి), ఖాదర్, నాగేశ్వర్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపిడబ్ల్యుజెఎఫ్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా బోజారెడ్డి రవి ఎన్నిక.



శ్రీకాళహస్తి, మార్చి 22,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీకాళహస్తి మనం పత్రిక ఇంచార్జి బోజారెడ్డి రవి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు గా గాజుల చెంగల్రాయులు (గాంధీ) (మనం దినపత్రిక), ప్రధాన కార్యదర్శిగా వళిగళం గోపి (ప్రజాశక్తి దినపత్రిక), కోశాధికారిగా కె.శ్రీనివాస్ (మనం) ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్షులుగా ఉపాధ్యాక్షులుగా బి. రవి పి.చెంగల్రాయులు, మల్లెల వాణి, నందకుమార్, రవి, డి.ధనశేఖర్, ఘట్టమనేని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఏపిడబ్ల్యుజెఫ్ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు తిరుపతిలోని రాస్ భవనంలో ఆదివారం నిర్వహించారు.ఈ సభల్లో జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.ఉపాధ్యక్షులు గా ఎన్నికైన రవికి శ్రీకాళహస్తి కి చెందిన పలువురు పాత్రికేయులు అభినందనలు తెలిపారు.

## చౌడేపల్లి మండలం ది గుపల్లి పంచాయతీ కొలిమి పల్లిలో కోలాహారంగా గంగ జాతర..

- ఆకట్టుకున్న అమ్మవారి ప్రత్యేక అలంకరణ



చౌడేపల్లి మార్చ్ 22 మనం న్యూస్: చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ కొలింపల్లిలో గంగ జాతరను కోలాహలంగా నిర్వహించారు రెండు రోజులపాటు జరిగిన జాతరలో పెళ్లి రోజున నడివీధిలో గల గ్రామదేవత అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు రాత్రంతా ఆలయం చుట్టూ గ్రామస్తులందరూ చేరుకొని వివిధ రకాల పూజలు నిర్వహించారు మహిళలు ప్రతి ఇంటి నుంచి దీపాలు తెచ్చి ఆరాధించారు అమ్మవారి ఆలయం వద్ద గ్రామస్తులుగా ఉండి బెంగళూరులో ఉన్నటువంటి శ్రీనివాసులు నిర్వహించిన అలంకరణ జాతరకే హైలైట్ గాని ఇచ్చింది ఆలయం ముందు కేవలం కొబ్బరి చెట్టు ఆకులు చెట్టు యొక్క కాండం వివిధ రకాలుగా నిర్వహించి ఆర్చిగా ఏర్పాటు చేశారు అంతేకాకుండా అమ్మవారి ముఖము వచ్చేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాడు దీంతో జాతరలో అమ్మవారి ఆర్చి కన్నుల పండుగ చేసింది ఇంతటి వైభవం తెచ్చిన శ్రీనివాసులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు అమ్మవారిని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు

## వినాయకస్వామిదేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి-లక్ష విరాళం



పూతలపట్టు కానిపాకం మార్చి 22 మనం న్యూస్: స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి దాత లక్ష రూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు ఆదివారం అందించారుదాత - రాజశేఖర్ బాబు నందికొట్కూరు, నంద్యాల వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన గువ్వల రమేష్ రెడ్డి.




చౌడపల్లి మార్చి 22 మనం న్యూస్: చిన్నారుల పట్ల అంగన్వాడీలు శ్రద్ధ వహించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని 29 ఏ చింతమకులపల్లి పంచాయతీ కాన్సాబ్ మెట్ట గ్రామంలో ఆయన అంగన్వాడి నూతన భవనాన్ని ప్రారంభించారు ప్రభుత్వం చిన్నారుల కోసం అనేక పథకాలు రూపొందించింది అన్నారు రాష్ట్ర కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు డిసిఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు స్వచ్ఛమైన పౌష్టిక ఆహారం సరఫరా చేస్తున్నారని అన్నారు క్రమం తప్పకుండా సమయానికి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు దీంతోపాటు గ్రామంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటుచేసిన ముస్లిం మైనార్టీల విందులో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు షావలి షాజహాన్ బాషా సాదిక్ బాషా హాజీజుల బావ జాన్ బోయకొండ సుబ్బు విజయభాస్కర్ రెడ్డి ముని వెంకటప్ప సుబ్రహ్మణ్యం రెడ్డి కుమార్ రెడ్డి పవన్ కుమార్ అర్జున్ రాయల్ ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

## జనసేన ఉద్యమి సభ్యత్వం సద్వినియోగం చేసుకోండి

- నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ యుగంధర్ పొన్న
- ఎస్ఆర్ పురం మండలం జనసేన మండల ఉపాధ్యక్షులు చందు

ఎస్ ఆర్ పురం మర్చి 22 మనం న్యూస్..జనసేన ఉద్యమి సభ్యత్వం ఇక రెండు రోజులుతో ముగియనుంది.మళ్ళీ అవకాశం రాదు కావున...గంగాధర నెల్లూరు నియోజకవర్గం ప్రతి జనసైనికులు మరియు వీర మహిళలు ఉద్యమి సభ్యత్వం భాగ్యసావ్యం కావాలని కోరుతున్నాను...జనసేన ఉద్యమి సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు.పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం,పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత,పార్టీ కమిటీల్లో బాధ్యతలు అప్పగించేందుకు సభ్యత్వం తప్పనిసరి. సభ్యత్వం ఉన్న వారికి మాత్రమే నాయకత్వ బాధ్యతలు,నాయకత్వ ట్రైనింగ్, నాయకులుగా ఎదిగే అవకాశాల ఉంటాయి..జనసేన ఉద్యమి సభ్యత్వంతో పాటుగా అందిస్తున్న బీమా పూర్తి వివరాలు 1. ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే ₹5 లక్షల బీమా వర్తిస్తుంది 2. ప్రమాదవశాత్తూ రెండు కళ్ళు లేదా చేతులు లేదా కాళ్ళు కోల్పోయినా, లేదా ఒక కన్నుతో పాటు ఒక చేయి లేదా కాలు కోల్పోయిన పరిస్థితుల్లో ₹5 లక్షల బీమా వర్తిస్తుంది. 3.ప్రమాదవశాత్తూ ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా ఒక కాలు కోల్పోయినట్లయితే ₹2.5 లక్షల వరకు బీమా వర్తిస్తుంది 4.ప్రమాదవశాత్తూ పూర్తి వైకల్యం కలిగిన పక్షంలో ₹5 లక్షల ప్రమాద బీమా అందించబడుతుంది.ఉద్యమి సభ్యత్వం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8499911113 ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..

## ముదిరాజుల డైరీ ఆవిష్కరించిన బియ్యపు మధుసూదన రెడ్డి

- ముదిరాజుల అభ్యున్నతికి వైఎస్ఆర్సిపి నిరంతర కృషి.. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి



రేణిగుంట: మార్చి 22, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి ఆదివారం ముదిరాజుల సామాజిక వర్గానికి చెందిన నూతన డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమం మరియు వారి రాజకీయ ఆర్థిక ఎదుగుదల కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం ముదిరాజుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాల ద్వారా వారిని ఆదుతుందని గుర్తు చేశారు రాబోయే రోజుల్లో కూడా ముదిరాజుల సమస్యల పరిష్కారానికి వారి ఐక్యతకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు గంగారి రమేష్ ముద్దు రాయలు సునీల్ కుమార్ శివకుమార్ ప్రకాష్ శ్రీనివాసులు తేజ హేమంత్ అయ్యప్ప ధనుంజయులు మునికృష్ణ దశరథ లక్ష్మణ్ బీమా గణేష్ మోహన్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## నల్ల చట్టాలతో రైతుకు ఉరి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



శ్రీకాళహస్తి,మార్చి 22,మనం న్యూస్ :వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలు తీసుకొచ్చి కేంద్రం రైతు మెడకు ఉరిని బిగిస్తోందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరిచే నల్ల చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అమలు చేసేందుకు పూనుకోవడం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ వద్ద ఏపీ రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలను ఆదివారం ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ కూడలి నుంచి సుందరయ్య భవనం వరకు శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతుల సమక్షంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. తదనంతరం నిర్వహించిన బహిరంగ సభనుద్దేశించి ప్రభాకర్ మాట్లాడారు. ప్రతి ఏటా కార్పొరేట్లపై వరాల జల్లు కురిపిస్తూ రుణ రాయితీలు ఇస్తున్న కేంద్రం, రైతుకు గిట్టుబాటు ధర, రాయితీలు కల్పించడంలో వెనక్కి తగ్గుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటేటా పెట్టుబడి వ్యయం పెరుగుతోందే తప్ప, మద్దతు ధర మాత్రం కల్లగా మారుతోందని ధ్వజమెత్తారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధకాండ కారణంగా రాష్ట్రంలోని మొక్కజొన్న, పత్తి, మిరప రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కేంద్రం మొద్దు నిద్ర నటిస్తోందని మండిపడ్డారు. సరైన విదేశాంగ విధానం లేకపోవడమే ఇందుకు కారణమంటూ విమర్శించారు. తిరుపతి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు అరకొరకే దళారులకు కష్టాన్ని అమ్ముకున్నారని వాపోయారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సరైన సాగునీటి పథకాలు లేకపోవడం వల్ల పంటల సాగు ప్రశ్నార్థకంగా మారుతోందనీ, వెంటనే ఎస్ఎస్ కెనాల్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచితంగా బోర్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, పూర్వపు కార్యదర్శి అంగేరి పుల్లయ్య, కోశాధికారి ధనంజయ, మణి, అల్లెయ్య, రమణయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సమావేశం

- భవిష్యత్ కార్యాచరణపై చర్చలు



శ్రీకాళహస్తి, మార్చి 22 (మనం న్యూస్): శ్రీకాళహస్తి పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్మానాధుల గుడి సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో సంఘ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. సంఘ అభివృద్ధి, ఐక్యత బలోపేతం, సమాజ సమస్యల పరిష్కారం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. విశ్వబ్రాహ్మణ సమాజానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, విద్య, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో మరింత ప్రోత్సాహం కల్పించాలని నాయకులు సూచించారు. సంఘ బలోపేతం కోసం యువతను ప్రోత్సహించడం, సభ్యత్వాన్ని విస్తరించడం, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు కార్యకలాపాలను చురుకుగా నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని నిర్ణయించగా, సమావేశం ఆత్మీయ వాతావరణంలో ఐక్యతతో సాగి చివరగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య ఆచారి, మోహన్ ఆచార్యులు, రమణయ్య ఆచార్యులు, రమేష్ ఆచార్యులు, చంద్ర ఆచార్యులు, రాజ ఆచార్యులు, రాజేష్ ఆచార్యులు, హరి ఆచార్యులు, మాధవ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్ ఏర్పాటు చేయుటకు వినతి

- ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్,
- (ఆర్.టి.ఐ )రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర.



బంగారుపాలెం మార్చి 22 మనం న్యూస్: చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం ప్రతి మండలంలో ప్రభుత్వ ఖర్చులతో శీతల గిడ్డంగులు కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్ ఏర్పాటు చేయుటకు రాష్ట్ర (ఆర్టిఐ) అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఆ తన టీం తో సోమవారం 10:30 గంటలకు కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలవనున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం అనేక సంక్షేమ, ప్రగతిశీల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నది. రైతుల ఆదాయం పెంపు, పంటల సంరక్షణ, మార్కెట్ సదుపాయాల విస్తరణలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమైనవి. చిత్తూరు జిల్లాలో రైతులు పండ్లు, కూరగాయలు ఇతర త్వరగా పాడయ్యే వ్యవసాయ ఉత్పత్తులను విస్తృతంగా పండిస్తున్నారు. అయితే, సరైన శీతల గిడ్డంగుల సదుపాయం లేకపోవడం వల్ల ఈ ఉత్పత్తులు తక్కువ కాలంలోనే పాడైపోతున్నాయి. దీని వలన రైతులు అనివార్యంగా తక్కువ ధరలకు తమ పంటలను విక్రయించాల్సి వస్తోంది.శీతల గిడ్డంగుల ప్రాముఖ్యతతో పండ్లు, కూరగాయలు వంటి సత్వర ఉత్పత్తులను ఎక్కువ కాలం భద్రపరచవచ్చు.మార్కెట్ ధరలు అనుకూలంగా ఉన్నప్పుడు విక్రయించే అవకాశం లభిస్తుంది.పంటల నష్టం గణనీయంగా తగ్గుతుంది.మధ్యవర్తులపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుంది.రైతుల ఆదాయం పెరిగి ఆర్థికంగా బలపడతారు.ఈ నేపథ్యంలో, చిత్తూరు జిల్లాలోని ప్రతి మండలంలో ప్రభుత్వ ఖర్చులతో ఆధునిక శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని వినమ్రంగా మనవి చేస్తున్నాము.ఈ చర్య ద్వారా రైతులు తమ పంటలను సురక్షితంగా నిల్వ ఉంచుకొని సరైన సమయంలో విక్రయించగలుగుతారు. తద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకునే శక్తిని పొందడమే కాకుండా, వారి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశముంది. ఇది వ్యవసాయ రంగ అభివృద్ధికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుంది.కావున పై విషయాన్ని గౌరవపూర్వకంగా పరిశీలించి, రైతుల ప్రయోజనార్థం తక్షణ చర్యలు తీసుకోవాలని (ఆర్టిఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ తరఫున మనవి చేస్తున్నాము.(ఆర్టిఐ)ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్. రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర బంగారుపాలెం మండలంలో పత్రిక ముఖంగా తెలియజేశారు.

## శ్రీకాళహస్తిలో జనసేనకు ఊపందించిన సభ్యత్వ నమోదు



శ్రీకాళహస్తి, మార్చి 22,మనం న్యూస్:జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు వేగంగా విస్తరిస్తున్నాయి. తాజాగా క్రియాశీలక సభ్యత్వాల సంఖ్య 10,000 దాటడం గమనార్హం.గత సంవత్సరం 7,388 సభ్యత్వాలుగా ఉన్న సంఖ్య ఈ ఏడాది పెరిగి 10,000ను అధిగమించడంతో పాటు, త్వరలోనే 15,000 సభ్యత్వాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ముందుకు సాగుతోంది. ఈ విజయానికి కృషి చేసిన నియోజకవర్గ సాధకులు, పార్టీ కార్యకర్తలకు నాయకత్వం అభినందనలు తెలిపింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి కీలకమని, భవిష్యత్తులో మరింత మంది ప్రజలను పార్టీతో కలుపుకునేలా ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న న్యాయమూర్తి



శ్రీకాళహస్తి, మార్చి 22 (మనం న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరునిజస్టిస్ హరి హరనాద శర్మ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనను సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, ఏపిర్వో రవి, స్థానిక కోర్టు ప్రోటోకాల్ జడ్జి శ్రీనివాస నాయక్, జడ్జీలు బేబీ రాణి, కృష్ణప్రియ,కోర్టు పర్యవేక్షకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## 6.65 లక్షల విలువ గల 4 ఎర్రచందనం దుంగలు స్వాధీనం.

- ముగ్గురు ఎర్రచందనం కూలీలు అరెస్ట్.



కలికిరి మార్చి 22 మనం న్యూస్ : తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా కు చెందిన 3 ఎర్రచందనం కూలీలను అరెస్ట్ చేసి వారు దాచి ఉంచిన 6 లక్షల 65 వేల రూపాయలు విలువ గల 4 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటన కలికిరి మండలం లో చోటుచేసుకుంది. సీఐ ఎస్. అనిల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. కలికిరి మండలం మేడికుర్తి క్రాస్ లో ఆదివారం సిబ్బంది తో సాదారణ తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో ఒక ద్విచక్ర వాహనం పై ముగ్గురు అనుమానాస్పద వ్యక్తులు రావడం గమనించి వాహనం ఆపగా ఆపకుండా వేగంగా వెళ్లారని తెలిపారు. సిబ్బందితో ద్విచక్ర వాహనం వెంబడించి వారిని పట్టుకున్నామని తెలిపారు. వారు ఎర్రచందనం కూలీలుగా తేలిందన్నారు. సోరకాయలపేట రహదారి లో నల్లగుట్ట లో వారు దాచిన నాలుగు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పట్టుబడిన వారిలో ఏ చంద్రన్, దొరైస్వామి, రామరాజు లు ఉన్నారు. వీరిది తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా వారి గా గుర్తించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మండలంలో ఎర్రచందనం అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



## ఆపరేషన్లకు 30 మంది ఎంపిక

సోమల మార్చి 22 మనం న్యూస్: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి నందు ఎంపీపీ పాఠశాలలో రోటరీ క్లబ్ మరియు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ తిరుపతి కంటి ఆసుపత్రి వారిచే ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరిమునందు మండలం నుంచి దాదాపు 100 మంది హాజరయ్యారు. అందులో ఆపరేషన్ కు 30 మందిని సెలెక్ట్ చేసి తిరుపతి అరవింద్ హాస్పిటల్ కి పంపడం జరిగినది. హాస్పిటల్ నందు నేత్ర చికిత్సలు నిర్వహించి రెండు రోజుల తర్వాత తీసుకొని మళ్ళీ ఉప్పరపల్లి కి చేర్చడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్ హాస్పిటల్స్ సిబ్బంది 16 మంది వివిధ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ కు సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు నాన బాల గణేష్ ,కార్యదర్శి రాజారెడ్డి, డాక్టర్ ప్రభాకర్ వేణుగోపాల రాజు, నక్క వేణుగోపాల్ మరి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నుండి అధ్యక్షులు ఏసి నారాయణ రెడ్డి కార్యదర్శి డాక్టర్ పూల ప్రభాకర్ కోశాధికారి నరసింహారెడ్డి మార్లపల్లి హరినాథ్ రెడ్డి మరియు సభ్యులు పాల్గొనడం జరిగింది. అరవింద్ హాస్పిటల్ నుండి డాక్టర్ విద్య డాక్టర్ దినేష్ మరియు క్యాంప్ ఆర్గనైజర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## పవన్ సార్ న్యాయం చేయండి?



సోమల మార్చ్ 22 మనం న్యూస్: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సార్ తమకు న్యాయం చేయండి అంటూ సోమల మండలం పెద్ద ఉప్పరపల్లిలో ఓ యువతి ఆదివారం రాత్రి నిరసనకు దిగింది. బాధితురాలు వివరాల మేరకు పెద్ద ఉప్పర పల్లెకు చెందిన యువరాజ్ అనే యువకుడు తిరుపతికి చెందిన ఓ యువతని ఎనిమిదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే కులాలు వేరు కావడంతో ఆ అమ్మాయిని యువకుని .కుటుంబ సభ్యులు ఇంటికి రానివ్వడం లేదు. పలుమార్లు ప్రాధాయపడినా కనికరం చూపలేదని బాధితురాలు పేర్కొన్నది. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయానికి బాధితురాలు ఫిర్యాదు చేసినది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి తన భర్తను తన వద్దకు పంపాలంటూ పెద్ద ఉప్పరపల్లి బస్టాండ్ సర్కిల్ నందు బాధితురాలు జనసేన జెండా మరియు కండువా ధరించి నిరసనకు దిగింది. గ్రామస్తుల ద్వారా వివరాలు తెలుసుకున్న సోమల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఆమెను వివాహం ఆడిన యువరాజు పెద్ద ఉప్పరపల్లి లోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

## గాజులమండ్యం సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి...



రేణిగుంట:మార్చి 22, మనం న్యూస్: తిరుపతి జిల్లా రేణిగుంట గాజుల మండ్యం గ్రామ సర్పంచ్ గంగారి రమేష్ ను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి ఆదివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న గంగారి రమేష్ ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు మధుసూదన్ రెడ్డి నేరుగా ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి అందుతున్న వైద్యం మరియు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే వారికి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో పలువురు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు నేస్తం అవార్డు అందుకున్న మద్దిరాల కమలాకరరావు



విజయవాడ కేఎల్ రావు నగర్‌కు చెందిన మద్దిరాల కమలాకరరావు గారు “రైతు నేస్తం అవార్డు” అందుకోవడం గర్వకారణంగా నిలిచింది. రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎంపికైన ఈ ప్రతిష్టాత్మక అవార్డును కేంద్ర గ్రామీణ అభివృద్ధి సంక్షేమ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా, ప్రత్తిపాడు ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు సమక్షంలో అందుకున్నారు. కరోనా సమయంలో చిన్న స్థాయిలో ప్రారంభమైన “మద్దిరాల మిద్దె తోట” నేడు విశేష గుర్తింపు పొందడం అభినందనీయం. సహజ పద్ధతిలో రసాయన రహిత కూరగాయలు పండిస్తూ సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ఆయన ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంగా కమలాకరరావు గారు మాట్లాడుతూ, ఈ అవార్డు తనకు గౌరవంతో పాటు మరింత బాధ్యతను కూడా కల్పించిందని తెలిపారు. రైతు నేస్తం సంస్థ, రఘోత మరెడ్డి గారు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు గారు, అలాగే “ఆన్ ఎర్త్ – వన్ లైఫ్” టీమ్ అడ్మిన్స్ మరియు సభ్యులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి తన ధర్మపత్నీ లుదియ సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే, తనతో పాటు రైతు నేస్తం అవార్డు అందుకున్న ఇతర అవార్డు గ్రహీతలందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇకపై “హరిత ఆంధ్ర ప్రదేశ్” సాధనలో భాగంగా మిద్దె తోటల ప్రాముఖ్యతపై విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని సంకల్పించారు.

# చేనేత కళాకారులకు కూటమి ప్రభుత్వం అండ

- -ప్రతి పండుగకు చేనేత వస్త్రాలను కొని కళాకారులకు తోడ్పడాలని పిలుపు
- చేనేతను ఆదరిద్దాం.. మన కళాకారుల కుటుంబాలకు చేయూతనిద్దాం
- నాలుగు రోజుల్లో అమ్మకాలు దాదాపు రూ. 47,35,000
- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత



రాష్ట్రంలోని చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత తెలిపారు. స్థానిక శేషసాయి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన) – 2026 ను సాయంత్రం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖామాత్యులు శ్రీమతి ఎస్. సవిత సందర్శించారు.. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సబిత మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు చేనేత రంగానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సచివాలయంలో, అలాగే తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో చేనేత వస్త్రాల ప్రదర్శనలను ఏర్పాటు చేసి కళాకారుల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, నెట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నామన్నారు. పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచుతున్నామన్నారు.

‘వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్’ పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం అన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, చీరాల, పెడన, మాధవరం, మదనపల్లి ప్రాంతాల చేనేత కళాకారులు, దేశవ్యాప్తంగా ఇక్కడ 112 స్టాల్స్ ఏర్పాటు చేస్తే అందులో రాష్ట్రానికి చెందినవి 47 స్టాల్స్ ఉన్నాయన్నారు. ఎన్నికల హామీ మేరకు 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు నెలకు ₹4,000 పెన్షన్ అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 1 నుండి చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భార్య నారా భువనేశ్వరి, మా మంత్రి నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చేనేత వస్త్రాలను ధరిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ ప్రతి పండుగకు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కళాకారులకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఇప్పటి వరకు ఈ ప్రదర్శనలో దాదాపు రూ. 47,35,000/- అమ్మకాలు పైగా మార్చి 18 నుంచి జరిగాయని, త్వరలో అమ్మకాలు రూ. 4 కోట్లకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నగర ప్రజలు మరింతగా ఈ ప్రదర్శనను ఆదరించాలని, మార్చి 31 వరకు కొనసాగుతుందన్నారు. స్టాక్స్, డిజైన్ల వైవిధ్యం, వినియోగదారుల స్పందన వల్ల అమ్మకాలు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. స్టాల్స్ ఏర్పాటు చేసిన కళాకారులకు ప్రభుత్వం తరఫున ఉచిత విద్యుత్, భోజన వసతి, నివాస సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేనేతలతో పాటు గౌడ, రజక, వడ్డెర వంటి అన్ని బీసీ వర్గాలకు సముచిత గౌరవం, అభివృద్ధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతోందని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. మాజీ జెట్పీ చైర్ పర్సన్ గద్దె అనురాద మాట్లాడుతూ.. భారతదేశ ఆత్మ నూలు పోగులో ఉందని.. ఇదే నూలు పోగు ఈరోజు దేశం మొత్తాన్ని, అన్ని రాష్ట్రాలని కలిపి ఉంచుతోందన్నారు. ఇక్కడ అన్ని రాష్ట్రాల నుంచి కూడా వాళ్ళ ఉత్పత్తులు హ్యాండ్ లూమ్స్ అన్నీ కూడా ఒకే వేదికపై ఏర్పాటు చేశారన్నారు... చేనేత కార్మికులు అనే కంటే చేనేత కళాకారులు వాళ్ళల్లో ఉన్న కళను, సృజనాత్మకతను మొత్తం రంగరించి ఆ నూలు పోగును నేసి వస్త్రాలుగా మనకు అందిస్తారన్నారు. వ్యవసాయం రంగం తర్వాత మనకు ఉపాధి ఎక్కువగా చేనేత రంగం ద్వారానే ఎక్కువగా కలగటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేతల్ని ఎక్కువగా ప్రోత్సహించటం జరగుతుందని మాజీ జెట్పీ చైర్ పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ గుత్తు రాజారావు,

# నారా భువనేశ్వరి కుప్పం పర్యటనను విజయవంతం చేయండి

- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్




కుప్పం నియోజకవర్గంలో 4 రోజుల పాటు జరుగనున్న నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 24 నుండి 27వ తేదీ వరకు భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, మహిళలతో సమావేశాలు నిర్వహించడం, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మొదటిరోజు పర్యటనలో భాగంగా శివపురం గ్రామ పరిధిలోని తమ సొంత నివాసంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని, అనంతరం మంకలదొడ్డి గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం, అంగన్వాడీ కేంద్రం సందర్శన, సింగారపురం, మొట్లచెను, కూసూరు గ్రామాల్లో మహిళలతో సమావేశాలు నిర్వహిస్తారు. పైపాల్యం గ్రామంలో “విలువల బడి” కార్యక్రమంలో విద్యార్థులతో సమావేశం కానున్నారని తెలిపారు. అలాగే టీటీడీ కళ్యాణ మండపంలో జరిగే వివాహ వేడుకల్లో పాల్గొన్నట్టు తెలిపారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా ఉదయం తమ గృహంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, కడ అడ్వైజర్ మెంబర్ రాజకుమార్ ఇంటి గృహప్రవేశంలో పాల్గొంటారని, అనంతరం కుప్పం డిగ్రీ కళాశాలలో జరగనున్న జాబ్ మేళాలో పాల్గొని, పెద్దకోటకనపల్లి, తంబిగానిపల్లి గ్రామాల్లో పర్యటించడంతో రెండవ రోజు పర్యటన ముగుస్తుందన్నారు. మూడవరోజు పర్యటనలో భాగంగా యధావిధిగా తొలత ప్రజల నుండి అర్జీలు స్వీకరించడంతో ప్రారంభించి, శాంతిపురం మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ఇటీవల మరణించిన ఐటీడీపీ కార్యకర్త రవి కుటుంబ సభ్యులను గుండిశెట్టిపల్లిలోని వారి గృహంలో పరామర్శించి, రామకుప్పం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, బల్ల గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి, కుప్పం పట్టణంలో టీడీపీ నేత గోపీనాథ్ కు చెందిన కాంప్లెక్స్ ను ప్రారంభించడంతో 3వ రోజు పర్యటన ముగుస్తుందన్నారు. నాలుగవ రోజు పర్యటనలో భాగంగా కుప్పం పట్టణంలోని రామాలయాన్ని సందర్శించి, బాల కుమార్ నివాసానికి వెళ్లనున్నట్టు తెలిపారు. అలాగే టీటీడీ కళ్యాణ మండపంలో జరిగే ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాల్లో పాల్గొనడంతో భువనమ్మ పర్యటన ముగుస్తుందని తెలిపారు. ఈ పర్యటన ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు అన్వేషించడం, మహిళా శక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఉన్నట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రాజగోపాల్, మొదిలియార్ కుల కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, కడ అడ్వైజరీ కమిటీ నెంబర్ రామచంద్ర, క్లస్టర్ ఇన్ చార్జీలు కన్నన్, శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




- డివైఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 3కె వాక్

‘డ్రగ్స్ రహిత సమాజం కోసం నడుద్దాం’ అనే నినాదంతో డివైఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యాన రాజమహేంద్రవరంలో 3కె వాక్ ను ఆదివారం నిర్వహించారు. ‘యాంటీ డ్రగ్స్ ఎవేర్నెస్ వాక్’ పేరుతో నిర్వహించిన ఈ వాక్ ను రాజమహేంద్రవరం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ నగరంలోని సెంట్రల్ జైలు నుంచి పుష్కర ఘాట్ వరకు సాగింది. పుష్కరఘాట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ పూర్వ నాయకులు టి.అరుణ్ మాట్లాడుతూ అత్యంత చిన్న వయస్సులోనే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడి తమ ప్రాణాలనర్పించారని గుర్తు చేశారు. దేశ యువతకు సరైన మార్గనిర్దేశం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో నిలిపారని వివరించారు. ఇప్పుడు సమాజంలో యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు వై.భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత ఎక్కువగా డ్రగ్స్ కు అలవాటు పడడం ఆందోళన కలిగిస్తోందని, డ్రగ్స్ వినియోగంతో యువత భవిష్యత్తు చీకటిమయమవుతోందని అన్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్యే కాదని, సమాజానికి కూడా పెద్ద ముప్పుగా మారే ప్రమాదముందని వివరించారు. ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .రాజా మాట్లాడుతూ డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అరికట్టాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో నిరంతరం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు. డివైఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ జి.రాంబాబు మాట్లాడుతూ మత్తుపదార్థాలను అరికట్టాలని పోరాడుతున్న, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తున్న నెల్లూరుకు చెందిన యువజన నాయకుడు పెంచలయ్యను గంజాయి మాఫియా హత్య చేసినా ప్రభుత్వం సరిగా స్పందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా పూర్వ కార్యదర్శి బి.పవన్, పూర్వ నాయకులు జె.రాంబాబు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.జ్యోతి, సాహితి, సౌమ్య, కార్తిక్, కనక, శివ బాలాజీ, డివైఎఫ్ ఐ నాయకులు సాయి, నాని తదితరులు పాల్గొన్నారు.